

8 నుంచి జిల్లా రచయితల సంఘం మహాసభలు

ప్రజాశక్తి- కడప అర్బన్

వెయ్యేళ్ల తెలుగు సాహిత్యంలో రాయలసీమ నుంచి వచ్చిన భాషా సాహిత్యాలను సుస్పష్టం చేస్తూ వైఎస్ఆర్ జిల్లా రచయితల సంఘం మహాసభలు ఈనెల 8, 9 తేదీలలో నిర్వహించనున్నట్లు అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 8న దీ ఉదయం 9 గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలతో సభలు ప్రారంభమవుతాయన్నారు. రెండు రోజులు నిర్వహించే కార్యక్రమాల్లో రాయలసీమ చరిత్ర, సంస్కృతి, సాహిత్యం తదితర అంశాలపైన 32 మంది పరిశోధకులు పత్ర సమర్పణలు చేయగా, 150 మంది పైగా కవులు, విద్యార్థులతో కవిసమ్మేళనం నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.

వెలిగల్లు లిఫ్ట్ పనులకు బ్రేక్

- రూ.90 కోట్ల పనులకు రాంరాం
- భూసేకరణకు అంతులేని నిర్లక్ష్యం
- 2,500 ఎకరాల స్థిరీకరణకు గ్రహణం



వెలిగల్లు లిఫ్ట్ పనులకు గ్రహణం పట్టింది. అన్నమయ్య జిల్లాలోనే తీవ్ర దుర్భిక్ష పరిస్థితులను గాలివీడు మండలం ఎదుర్కొంటోంది. క్షామ పీడిత మండలలోని 30 చెరువులకు ఎత్తిపోతల ద్వారా సుమారు రెండు టిఎంసిలను ఎత్తిపోయాల్సి ఉంది. 2,500 ఎకరాలను స్థిరీకరించాలనే ప్రభుత్వ ఉద్దేశం. గత వైసిపి ప్రభుత్వం భూసేకరణ, పరిహారం చెల్లింపులు చేయడంలో చేసిన తాత్సారం గాలివీడు మండల రైతాంగానికి శరాఘాతంగా మారింది. కాంట్రాక్ట్ సంస్థ భూసేకరణ పనులు పూర్తి చేయని నేపథ్యంలో ఎత్తిపోతల పనులు చేపట్టలేమని పేర్కొంటూ లేఖ రాసింది. స్పందించిన రాష్ట్ర జలవనరులశాఖ డిసెంబర్‌లో క్లోజింగ్ చేయాలని ఆదేశాలు జారీ చేయడం గమనార్హం.

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గ పరిధిలోని వెలిగల్లు లిఫ్ట్ పనులు టెండరు దశను దాటలేదు. 2021లో జిల్లా జలవనరుల శాఖ రూ.90 కోట్లతో కూడిన వెలిగల్లు లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు టెండరు పిలిచింది. నార్-పోయా కాంట్రాక్టు సంస్థలు సంయుక్తంగా టెండరును దక్కించుకున్నాయి. అగ్రిమెంట్ కుదుర్చుకున్నాయి. టెండరు అగ్రిమెంట్ ప్రకారం జలవవరుల శాఖ 34 ఎకరాల భూసేకరణ చేసి భూములు అప్పగించాల్సి ఉంది. జిల్లా జలవనరులశాఖ 34 ఎకరాలను సర్వే చేసి, అర్హులైన రైతులను సైతం గుర్తించింది. ప్రభుత్వ భూమి ఆరు ఎకరాలు, ఫారెస్టు భూమి రెండు ఎకరాల, మిగిలిన 24 ఎకరాలు డికెటి, ఇతర పట్టా భూములు ఉన్నట్లు తేల్చింది. రూ.6 కోట్లు పరిహారానికి నిధులను మంజూరు చేయాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లింది. భూములు కోల్పోతున్న రైతులకు నాలుగేళ్లుగా పరిహారం నిధులు విడుదల చేసిన పాపాన పోలేదు. ఫలితంగా సదరు కాంట్రాక్టు సంస్థలు ఎత్తిపోతల పనులు చేపట్టడం సాధ్యంకాదని తేల్చిచెప్పినట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఎత్తిపోతల పనుల కాంట్రాక్టును క్లోజ్ చేయాలని కోరుతూ జలవనరుల శాఖను కోరింది. జిల్లా జలవనరుల శాఖ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లింది.2024 డిసెంబర్‌లో కాంట్రాక్టును రద్దు చేసినట్లు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడం గమనార్హం. ప్రభుత్వ అసమర్థ నిర్వాకం ఏటా తీవ్ర దుర్భిక్ష పరిస్థితులను ఎదుర్కొంటున్న గాలివీడు మండల రైతాంగం ఆశలపై నీళ్లు చల్లడం తీవ్ర నిరాశను కలిగించింది. దీనిపై వెలిగల్లు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌ను సంప్రదించగా వెలిగల్లు ఎత్తిపోతల పనులను రద్దు చేసిన మాట వాస్తవమేనని అంగీకరించడం గమనార్హం. పరిహారం నిధుల ప్రతిపాదనలు ప్రభుత్వం దగ్గరే ఉన్నాయని పేర్కొనడం గమనార్హం.

జిల్లా సమగ్రాభివృద్ధికి పాటుపడదాం

- జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఎస్.సవిత

ప్రజాశక్తి -కడప

రాష్ట్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య బద్ధంగా, ప్రజల కోసం పని చేస్తోందని, ఆ దిశగా జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో కృషి చేయాలని రాష్ట్ర వెనుకబడిన తరగతులు, బలహీన వర్గాల సంక్షేమ శాఖ, చేనేత జౌళి శాఖామంత్రి, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఎస్.సవిత పేర్కొన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి ఆధ్వర్యంలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి అధ్యక్షతన అన్ని శాఖల అధికారులతో జిల్లా స్థాయి సమీక్షా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి, ప్రభుత్వ విప్‌లు మాధవి రెడ్డి, ఆదినారాయణ రెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి, ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరద రాజుల రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత చరిత్ర చూస్తే 2014-19 లో రాష్ట్రంలో ఎక్కువ శాతం రోడ్లు వేసిన ఘనత టిడిపిప్రభుత్వానికి దక్కుతుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వ పాలనలో రోడ్లను పట్టించుకోలేదని చెప్పారు. జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందాలన్నారు. అందుకు అనుగుణంగా అధికారులు క్షేత్రస్థాయిలో బాధ్యతాయుతంగా కృషి చేయాలన్నారు. పారదర్శకత, అవినీతి రహిత పాలనే లక్ష్యంగా నడుస్తున్న ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు గత ప్రభుత్వంలో జరిగిన అక్రమాలపై ప్రక్షాళన చేస్తున్నారన్నారు. ప్రభుత్వ ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని కోరారు. జిల్లా సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ప్రభుత్వంలో భాగస్వాములైన కలెక్టర్ నుంచి అధికారులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు అందరూ జిల్లా అభివృద్ధిలో భాగస్వాములై. అర్హులైన వారందరికీ సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేయాలని చెప్పారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు ఇరువురూ సమన్వయంతో పనిచేసి పారదర్శకంగా సంక్షేమ కార్యక్రమాలు అందించాలన్నారు. శాఖల వారీగా జిల్లాలో సాధించిన ప్రగతిని కలెక్టర్ ఇన్‌ఛార్జి మంత్రికి వివరించారు. జిల్లా అభివృద్ధిలో భాగంగా నిర్వహిస్తున్న పల్లె పండుగ కార్యక్రమంలో మొదటి దశ ప్రతిపాదనలతో చేపట్టిన అన్ని రకాల అభివృద్ధి పనులను వందశాతం పూర్తి చేశామని చెప్పారు. ఎన్ఆర్ఇజిఎస్ ద్వారా చేపడుతున్న పనులు జిల్లాలో ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా సాగుతున్నాయన్నారు. రానున్న వేసవిలో చేపట్టే ఉపాధి హామీ పనులను అత్యంత ప్రాధాన్యతగా నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందించాన్నారు. మినీ గోకులాల నిర్మాణాలను మార్చిలోపు పూర్చి చేస్తామని చెప్పారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి సవిత

ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడీసీ మాట్లాడుతూ జిల్లాలో సీజన్ల వారీగా పండిస్తున్న పంటలపై తెగుళ్ల నివారణ, ఎరువుల వాడకం సాగుబడి యాజమాన్యంపై రైతుల్లో పూర్తి స్థాయి అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని ఆ దిశగా వ్యవసాయాధికారులు క్షేత్రస్థాయిలో చర్యలు చేపట్టాలని మంత్రికి తెలియజేశారు. ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో విస్తారంగా సాగులో ఉన్న ఉద్యాన పంటలైన చీనీ తోటలు ఎండుముఖం పడుతున్నాయని, ప్రభు త్వం వెంటనే చర్యలు చేపట్టాలని మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. కరువు మండ లాల ప్రకటనలో జిల్లా రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని తెలిపారు. జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో నిరుపయోగంగా, లబ్ధిదారులకు పంపిణీ చేయకుండా నిరుపయోగంగా ఉన్న టిడ్కో గృహ సముదాయాలను లబ్ధిదారులకు అందుబాటులోకి తీసుకురావాల. మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. కడప ఎమ్మెల్యే మాధవిరెడ్డి మాట్లాడుతూ జిల్లాలో గత ప్రభుత్వంలో ఒంటరి మహిళ లబ్దిదారులుగా నమోదయిన చాలా మంది అక్రమంగా పెన్షన్లు పొందుతున్నారని, వారికి కుటుంబ భాగస్వామి ఉన్న కూడా గత ప్రభుత్వ నాయకులు వారిని మభ్యపెడుతూ లబ్దిదారులుగా మార్చారని చెప్పారు. కడప నగరంలో ఎక్కడా తాగునీటి కొరత లేకుండా ప్రతిరోజు నీరు అందించేలా, నీటిని వృధా కాకుండా ప్రజల్లో అవగాహన పెంచాలని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. దేవుని కడప రోడ్డు అసంపూర్తిగా ఆగిపోయిందని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కాంట్రాక్టర్ రెండరును రద్దు చేయాలని కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. సమావేశంలో జెసి అదితి సింగ్, డిఆర్ఒ విశ్వేశ్వర నాయుడు, అన్ని రెవెన్యూ డివిజన్ల ఆర్‌డిఒలు, అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

విదేశీ బీమా కంపెనీలు దేశ భద్రతకు ముప్పు



నిరసన తెలియజేస్తున్న ఎల్ఐసి యూనియన్ నాయకులు

ప్రజాశక్తి - కడప అర్బన్

విదేశీ కంపెనీలు దేశ భద్రతకు, ప్రజల సమాచార గోప్యతకు ముప్పు అని ఎల్ఐసి ఉద్యోగుల సంఘం కడప డివిజన్ ప్రధాన కార్యదర్శి రఘునాథరెడ్డి అన్నారు. దేశవ్యాప్త పిలుపుమేరకు డివిజన్ అధ్యక్షుడు అవధానం శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం డివిజనల్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో కేంద్ర బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించిన మేరకు బీమా రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడిని 74 శాతం నుంచి 100 శాతానికి పెంచడం తగదన్నారు. రెండు రోజుల కిందట ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో విదేశీ ఇన్సూరెన్స్ కంపెనీలను నేరుగా ఆహ్వానించడంతో బీమారంగానికి, పాలసీదారులకు మేలు చేయదని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలకు బీమా రక్షణను విస్తరింపజేసి పాలసీదారులకు సకాలంలో చెల్లింపులు చేస్తూ దేశాభివృద్ధికి నిధులను అందిస్తున్న ఎల్ఐసికి స్వయం ప్రతిపత్తి ఇవ్వాల్సి ఉండగా, కేంద్రం అందుకు భిన్నంగా వ్యవహరిస్తుందని అన్నారు. పార్లమెంటులో ఎఫ్‌డిఐని పెంచుతూ బీమ చట్ట సవరణ బిల్లు తీసుకువస్తే సమ్మె కైనా వెనుకాడ బోమని హెచ్చరించారు. అలాగే పాలసీ ప్రీమియాల మీద కేంద్ర ప్రభుత్వం విధించిన జిఎస్‌టిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ల నేతలు సుధీకర్, నిత్యానంద రెడ్డి, అక్బర్ బాషా, వసుప్రద, వారిజాతమ్మ, రత్నకిశోర్, జె.రఘు శ్రీనివాస్ కుమార్, జయచంద్ర, అప్పయ్య, చిన్నయ్య, శ్రీనివాససులు, యల్లయ్య,ఉద్యోగులు, పెన్షనర్లు, ఏజెంట్లు పాల్గొన్నారు.

నిరసనలో మాట్లాడుతున్న రఘునాథరెడ్డి

బీమారంగంలో ఎఫ్‌డిఐలను వ్యతిరేకించండి

బీమా రంగంలో వందశాతం ఎఫ్‌డిఐ, విదేశీ బీమాను వ్యతిరేకించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కామనురు శ్రీనివాసులురెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రానున్న పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో బీమా చట్ట సవరణ బిల్లు - 2024ను ప్రవేశ పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని పేర్కొన్నారు. ఈ సవరణలతో దేశానికి కానీ, పాలసీదారులకు కానీ ఎటువంటి ప్రయోజనం లేదని తెలిపారు. ఈ సవరణలు చట్ట రూపం పొందితే, జాతీయకరణకు ముందు నాటి ప్రయివేట్‌కంపెనీల మోసాలు మళ్లీ పునరావృతమైతాయని పేర్కొన్నారు. ఈ చట్ట సవరణ బిల్లును తీవ్రంగా ప్రతిఘటిద్దామని తెలిపారు. జాతీయకరణ లక్ష్యాలను సమర్థవంతంగా నిర్వహిస్తూ ఎల్ఐసి ప్రపంచ స్థాయికి ఎదిగిందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రయివేట్ ఇన్సూరెన్స్‌ను వ్యతిరేకించాలన్నారు. అందులో భాగంగానే జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.

గోపవరం : బద్వేల్ పట్టణంలోని స్థానిక సిఐటియు కార్యాలయంలో బీమా రంగంలో వందశాతం ఎఫ్‌డిఐలను వ్యతిరేకించాలని పేర్కొన్నారు. ఎఫ్‌డిఐకి, విదేశీ బీమా కంపెనీల ప్రవేశాన్ని వ్యతిరేకిస్తూ మంగళవారం సిఐటియు జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు పాత్రికేయుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టనున్నామని, మేధావులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సిఐటియు పట్టణ కన్వీనర్ కె. నాగేంద్రబాబు, పట్టణ నాయకులు కె. శివకుమార్, ఎస్ .రాయప్ప, జి. సుబ్బరాయుడు, రమణయ్య పాల్గొన్నారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

ప్రజాశక్తి - కడప అర్బన్



ప్రభుత్వ విప్ మాధవిని సన్మానిస్తున్న వివేకానందరెడ్డి

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి సవిత పేర్కొన్నారు. జిల్లాలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఢిల్లీ పబ్లిక్ స్కూల్ 37వ క్రీడా మహోత్సవాన్ని ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రభుత్వ విప్ ఆర్. మాధవి రెడ్డి అధ్యక్షులుగా, ప్రముఖ పారిశ్రామిక వేత్త పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్. శ్రీనివాసులు రెడ్డి విశిష్ట అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ముఖ్యంగా బాలికలు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించినప్పుడే జీవిత లక్ష్యాన్ని చేరుకోగలరని అన్నారు. చదువుతో పాటు ఆటల పోటీల్లో తరచూ పాల్గొని, శారీర దారుఢ్యాన్ని పెంచు కోవాలన్నారు. ప్రభుత్వ విప్ మాట్లాడుతూ 37 సంవత్సరాలుగా క్రీడోత్స వాలు నిర్వహించడం, క్రీడలపై ప్రత్యేక శ్రద్ధను చూపించడం అభినందనీయం అన్నారు. అనంతరం ఆట పోటీలను ముఖ్య అతిథి సవితా ప్రారంభించారు. పాఠశాల డైరెక్టర్ వివేకానంద రెడ్డి మాట్లాడుతూ గత 37 సంవత్సరాలుగా క్రీడలలో తమ విద్యార్థులు సాధించిన పతకాల గురించి తెలి యజేశారు. కార్యక్రమంలో డిఇఒ షంషుద్దీన్, ప్రిన్సిపల్ హరికృష్ణ, ఇన్‌ఛార్జి సంధ్య, ఓబుల్ రెడ్డి , జయచంద్ర, అధ్యాపకులు , విద్యార్థులు పాల్గొన్నారు.

ఆంధ్ర, హిమాచల్‌ప్రదేశ్ మ్యాచ్ డ్రా

ప్రజాశక్తి - కడప : కల్నల్ సి.కె నాయుడు ట్రోఫీలో భాగంగా కడపలోని వైఎస్ రాజారెడ్డి ఎసిఎ స్టేడియంలో ఆంధ్ర, హిమాచల్ ప్రదేశ్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్ డ్రాగా ముగిసింది. ఈ మ్యాచ్ లో మొదటి ఇన్నింగ్ లో ఆంధ్ర 544 పరుగులు చేసింది. హిమాచల్ ప్రదేశ్ మొదటి ఇన్నింగ్స్‌లో 436 పరుగులు చేసింది. వికెట్ నష్టపోకుండా 30 పరుగుల ఓవర్ నైట్ స్కోరుతో చివరి రోజు బ్యాటింగ్ ప్రారంభించిన ఆంధ్ర రెండవ ఇన్నింగ్స్ లో 55.3 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 203 పరుగుల వద్ద డిక్లేర్ చేసింది. హిమాచల్ ప్రదేశ్ జట్టులోని సురోచ్ 4, రితిక్ వి కుమార్ 2 వికెట్లు తీసుకున్నారు. అనంతరం రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన హిమాచల్ ప్రదేశ్ ఆట ముగిసే సమయానికి 22.3 ఓవర్లలో ఒక వికెట్ నష్టానికి 92 పరుగులు చేసింది.

కామన్ సీనియార్టీ ప్రకటించాలి : యుటిఎఫ్

ప్రజాశక్తి - కడప అర్బన్ : 2019లో ఉద్యోగోన్నతిపై పొందిన భాషోపాధ్యాయులందరికీ కామన్ సీనియారిటీ ప్రకటించాలని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు కోరారు. మంగళవారం డిఇఒ షంషుద్దీన్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పాలెం మహేష్ బాబు మాట్లాడుతూ ఉన్నతీకరణలో భాగంగా భాషోపాధ్యాయులైన తెలుగు, హిందీ, ఉర్దూ, వ్యాయామ ఉపాధ్యాయులకు పాఠశాల సహాయకులుగా ఉద్యోగోన్నతలు కల్పించాల్సి ఉందని పేర్కొన్నారు. బదిలీల సమయంలో, ఉద్యోగోన్నతుల్లోనూ కొంతమేర స్పష్టత కొరవడి సీనియార్టీ విషయంలో ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పారు. డిఇఒ స్పందిస్తూ పై సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ ప్రభాకర్, జిల్లా కార్యవర్గ సభ్యులు రామకేశవ, చంద్రశేఖర్, కేదార్నాథ్ పాల్గొన్నారు.

బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి -కడప అర్బన్ : ప్రొద్దుటూరు - మైదుకూరు మధ్యన పల్లవోలు గ్రామం వద్దనున్న సిబిఐటి ఇంజినీరింగ్ కళాశాలలో ఫస్ట్ ఇయర్ బిటెక్ చదువుతున్న విద్యార్థిని వైష్ణవి మృతికి కారకులైన వారిపై విచారణ జరిపి కఠినంగా శిక్షించాలని సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీనివాసులురెడ్డి, మనోహర్, కోశాధికారి లక్ష్మీదేవి ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. ముఖ్యంగా ఫీజు రీయింబర్స్‌మెంట్ రాకపోవడం వల్ల విద్యార్థులపై కొన్ని కళాశాల యాజమాన్యాలు ఒత్తిడికి గురి చేస్తున్నాయని తెలిపారు. సకాలంలో విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. తల్లికి వందనం పేరు మీద డబ్బులు రాకపోవడం, ఫీజు రీయింబర్స్‌మెంట్ కాలయాపన చేయడం, దీనివల్ల యాజమాన్యాలు కొందరు ఒత్తిడి చేయడం సరైంది కాదని తెలిపారు. కళాశాల యాజమాన్యం ఒత్తిడి కారణమా, ఇంకొక కారణమా అనే విషయాలపై విచారించి బాధ్యులపై కఠినంగా శిక్షించాలని పేర్కొన్నారు. పిల్లలు బాగుండాలని తల్లిదండ్రులు కూలీ, నాలి పని చేసుకుని చదివించుకుంటున్నారని తెలిపారు. పాలకులు విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే చెల్లించాలని తెలిపారు. ఒత్తిడి చేసే కళాశాల యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

విద్యార్థి మృతిపై విచారించాలి

కడప : సిబిఐటిలో బిటెక్ చదువుతున్న వైష్ణవి మృతికి కారకులైన వారిపై విచారించి కఠినంగా శిక్షించాలని ఎన్ఎస్‌యు జిల్లా అధ్యక్షులు మామిళ్ళ బాబు డిమాండ్ చేశారు. మంగళవారం విలేకరులతో ఆయన మాట్లాడారు. తల్లికి వందనం పేరు మీద డబ్బులు రాకపోవడం, ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ప్రభుత్వం కాలయాపన చేయడం వల్లే విద్యార్థులు బలవుతున్నారన్నారు ఒత్తిడి చేసే కళాశాల యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని కోరారు.

కనుల పండువగా రథోత్సవం

ప్రజాశక్తి -కడప అర్బన్



దేవుని కడప శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం నిర్వహించిన రథోత్సవం కనుల పండుగగా కొనసాగింది. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని ఈ ఏడాది మూడు క్యూ లైన్లు టిటిడి అధికారులు ఏర్పాటు చేశారు. దీంతో ఎక్కువ మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. తిరుమల సంఘటనను దృష్టిలో పెట్టుకొని ఎలాంటి పొరపాట్లు చోటు చేసుకోకుండా ఎస్‌పి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు చిన్న చౌక్ సిఐ ఓబులేసు, ఎస్ఐ రాజరాజేశ్వర్ రెడ్డి, పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. భక్తులు క్యూ లైన్‌లో తోపులాటకు గురికాకుండా ఎప్పటికప్పుడూ పర్యవేక్షించారు. స్థానికులతో పాటు, స్థానికేతరులను కూడా స్వామివారి దర్శనానికి అధిక సంఖ్యలో అనుమతించారు. ఊరి సంప్రదాయాన్ని గౌరవిస్తూ దేవుని కడప, పాత కడప పెద్దలను, యువతను టపాసుల శబ్దాలతో, బ్యాండు వాయిద్యాల మధ్య రథం వరకు తీసుకుని వచ్చారు. మధ్యాహ్నం మూడు గంటల నుంచి రథోత్సవం ప్రారంభమైంది. సాయంత్రం రథం కుదుటపడింది. ఆలయం చుట్టూ ఆక్రమణలు ఎక్కువ కావడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రథాన్ని గమ్యస్థానం చేర్చడంలో ఆలస్యం అయింది. కార్పొరేషన్ అధికారులు స్పందించి దేవుని కడప రోడ్డు విస్తరణకు శ్రీకారం చుట్టాలని ప్రజల కోరుకుంటున్నారు. ఎమ్మెల్యే మాధవి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి రథోత్సవంలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

పానకం పంపిణీ .. మేము సైతం సేవా సంస్థ 8వ వార్షికోత్సవం సందర్భంగా దేవుని కడప శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర రథసప్తమి సందర్భంగా 2000 మందికి పానకం, 1000 మంది కి అన్నసంతర్పణ చేశారు. మేము సైతం సేవా సంస్థ సభ్యులు, వారి కుటుంబ సభ్యులతో కలసి పంపిణీ చేశారు. చిన్న చౌక్ పోలీస్ స్టేషన్ సిఐ ఓబులేసు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పానకం, అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు.

కమణీయం.. శ్రీవారి కల్యాణం

ప్రజాశక్తి - చెన్నూరు : రథసప్తమి సందర్భంగా మంగళవారం చెన్నూరులోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి(కోట్ల స్వామి) ఆలయంలో శ్రీవారి కల్యాణం కమనీయంగా నిర్వహించారు.వేద పండితుల మంత్రోచ్చరణ, మంగళ వాయిద్యాల నడుమ ఉదయం 10 గంటల ప్రారంభమైన కల్యాణం 12 గంటల వరకు కొనసాగింది. కల్యాణాన్ని తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. వేద పండితులు, కల్యాణ విశిష్టతను గురించి భక్తులకు వివరించారు. అంతకు ముందు తెల్లవారుజామున స్వామివారికి ప్రత్యేక అలంకరణతో పాటు అభిషేకం నిర్వహించారు, 12 గంటల నుండి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మధ్యాహ్నం రెండు గంటల నుంచి స్వామివారిని గ్రామోత్సవం నిర్వహించారు.

ఎస్‌పికి సన్మానం



ఎస్‌పిని సన్మానిస్తున్న అఫ్జల్‌ఖాన్

ప్రజాశక్తి - కడప : నూతన ఎస్‌పిగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఇ.జి. అశోక్ కుమార్‌ను మంగళ వారం ఆయన కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు అఫ్జల్‌ఖాన్ ఆధ్వర్యంలో కడప అసెంబ్లీ నగర డివిజన్ ఇన్‌ఛార్జులతో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. పుష్పగుచ్ఛంతో శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసు యంత్రాంగం ద్వారా కడప ప్రజలకు మరింత మంచి సేవలు అందించాలని కాంగ్రెస్ నాయకులు ఆకాంక్షించారు. ఎస్‌పిని కలిసిన వారిలో అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌ఛార్జులు హమీద్, అబిద్ ఆసిఫ్‌ఖాన్, కమల్, జహూర్, దినకర్ రెడ్డి, జబ్బార్, అజహర్ ఉన్నారు.

ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలు ఖండించాలి

ప్రజాశక్తి కడప అర్బన్

ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చేసిన వ్యాఖ్యలు సభ్య సమాజం తలదించుకునేలా ఉన్నాయని, ప్రతి ఒక్కరూ ఖండించాలని అయిపోయిందా రెడ్డి సేవా సమితి ప్రధాన కార్యదర్శి లెక్కల కొండారెడ్డి రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రెడ్డి సామాజిక వర్గ మనోభావాలు దెబ్బ తినేలా మాట్లాడాలని తెలిపారు. ఇలాంటి వారి పట్ల రాజకీయ నాయకులు కఠినంగా వ్యవహరించాలన్నారు.

'వైష్ణవి' విద్యార్థుల దాతృత్వం

ప్రజాశక్తి-పోరుమామిళ్ల(కాశినాయన) : పోరుమామిళ్ల పట్టణంలోని వైష్ణవి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. మంగళవారం వివేకానంద సేవాశ్రమాన్ని సందర్శించి వృద్ధులకు దుస్తులు, పండ్లు, కూరగాయలు అందజేసి తమ సేవా భావాన్ని చాటుకున్నారు. సేవాశ్రమంలోని అవ్వతాతలను ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా ఆశ్రమం వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ అమ్మనాన్నల పట్ల ప్రేమతో ఉండాలని విద్యార్థులకు సూచించారు. ఆశ్రమంలోని సేవలు ప్రత్యక్షంగా చూడటం వల్ల పిల్లలకు సామాజిక స్పృహ కలగుతుందన్నారు. పాఠశాల కరస్పాండెంట్ పి.రామకృష్ణ ఆశ్రమానికి కావాల్సిన నిత్యావసర సరుకులు అందజేశారు. ఉపాధ్యాయులు కొంత ఆర్థిక సహాయం కూడా చేశారు. అనంతరం ఆశ్రమ వాసులకు భోజనాలు ఏర్పాటు చేశారు. సేవాతత్పరత కలిగిన విద్యార్థులకు నిర్వాహకులు ప్రశంసాపత్రాలను బహుకరించి అభినందించారు.

ప్రవీణ్ రాజుకు వైవీయూ డాక్టరేట్

ప్రజాశక్తి - కడప అర్బన్ : యోగివేమన విశ్వవిద్యాలయం హిస్టరీ అండ్ ఆర్కియాలజీ శాస్త్ర శాఖ స్కాలర్ సిహెచ్ ప్రవీణ్ రాజుకు విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రకటించింది. ఈయన హిస్టరీ అండ్ ఆర్కియాలజీ శాఖ ఆచార్యులు కంకణాల గంగయ్య పర్యవేక్షణలో 'తెలంగాణలో రాక్ ఆర్ట్: టెక్నో కల్చరల్ స్టడీ'లో పరిశోధన చేసి విశ్వవిద్యాలయానికి సమర్పించారు. ఉపకులపతి మార్గదర్శకత్వంలో నియమితులైన నిపుణుల బృందం ప్రవీణ్ రాజు సమర్పించిన థీసిస్‌ను పరిశీలించి డాక్టరేట్‌కు అర్హత ఉందంటూ నిర్ణయించారు. ఈ మేరకు వైవీయూ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య కె.ఎస్. కృష్ణారావు నోటిఫికేషన్ జారీ చేశారు. స్కాలర్ ప్రవీణ్ రాజు రాసిన పరిశోధన పత్రాలు పలు జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్ లో ప్రచురితరఅయ్యాయి. డాక్టరేట్ అందుకున్న అతన్ని విశ్వవిద్యాలయ విసి ఆచార్య కె. కృష్ణారెడ్డి, ప్రిన్సిపల్ ఎస్.రఘునాథరెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య పుత్తా పద్మ, అధ్యాపకులు, విద్యార్థులు, స్కాలర్లు అభినందించారు.

జిజిహెచ్‌లో ఎంబాల్మింగ్ మిషన్ ప్రారంభం

ప్రజాశక్తి - కడప సిటీ

డిపార్ట్‌మెంట్ ఆఫ్ అనాటమీ గవర్నమెంట్ మెడికల్ కళాశాలలో నూతనంగా మంజూరైన ఎంబాల్మింగ్ మిషన్‌ను మంగళవారం ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.సురేఖ గారు ఆవిష్కరించారు. ఈ మిషన్‌ను ఉపయోగించి శరీరంలోకి రసాయనాలను పంపిస్తారని, దీని ద్వారా మానవ శరీరాలను భద్రపరిచి ఎంబిబిఎస్ విద్యార్థులకు ప్రాక్టికల్స్‌కు ఉపయోగిస్తారని ఆమె పేర్కొన్నారు. మిషన్‌ను మంజూరు చేయించిన ప్రిన్సిపల్‌కుఅనాటమీ విభాగాధిపతి డాక్టర్ సి. యామినీదేవి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి, సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ సూపరిండెంట్ డాక్టర్ సునీల్, అనాటమీ డిపార్ట్‌మెంట్ సిబ్బంది, ఎంబిబిఎస్ మొదటి సంవత్సర విద్యార్థులు పాల్గొన్నారు.

కబ్జాలపై ఎవరినీ ఉపేక్షించం : మంత్రి

ప్రజాశక్తి - కడప : జిల్లాలో జరిగిన భూ కబ్జాలపై విచారణ చేపడుతున్నామని, ఎవరినీ ఉపేక్షించేది లేదని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఎస్. సవిత పేర్కొన్నారు. రాబోయే వేసవి దృష్ట్యా జిల్లాలో తాగునీటి కల్పనకు అధిక ప్రాధాన్యతాను ఇస్తున్నామన్నారు. త్వరలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, తల్లికి వందనం, రైతులకు ఆర్థిక సాయం పథకాలు అమలు చేయనున్నట్లు వెల్లడించారు. కలెక్టరేట్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. సమావేశంలో జిల్లాలో చేపట్టబోయే అభివృద్ధి పనులపైనా, పలు సమస్యలపైన చర్చించామన్నారు. ముఖ్యంగా రాబోయే వేసవి దృష్ట్యా కడపలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గత ప్రభుత్వ హయాంలో జగన్ సొంత నియోజక వర్గం పులివెందుల పట్టణంలో తీవ్ర తాగునీటి కొరత ఏర్పడిందన్నారు. ఎన్‌డిఎ పాలనలో పులివెందుల వాసులకు తాగునీటి కష్టాలు రాకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. మహిళలకు మూడు గ్యాస్ సిలిండర్లు, ఉచిత ఇసుక అందజేస్తున్నామని తెలిపారు. త్వరలో మూడు సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు.

జియాలజీ విద్యార్థులకు విసి ప్రశంస

ప్రజాశక్తి - కడప అర్బన్ : హైదరాబాద్ నేషనల్ జియో ఫిజికల్ రీసెర్చి ఇన్‌స్టిట్యూట్‌లో ఇంటర్న్‌షిప్ పూర్తి చేసుకున్న వైవీయూ జియాలజీ శాఖ విద్యార్థులను వైవీయూ విసి ఆచార్య కె. కృష్ణారెడ్డి, ప్రిన్సిపల్ ఆచార్య ఎస్.రఘునాథరెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య పుత్తా పద్మ అభినందించారు. అప్రెంటిషిప్ కోసం దేశవ్యాప్తంగా 400 మంది దరఖాస్తు చేయగా ఆ సంస్థ 20 మందిని ఎంపిక చేసిందని తెలిపారు. వారిలో వైవీయూ నుంచి జియాలజీ విద్యార్థులు సత్యనాగ వరప్రసాద్, జి.విజయ శివ గణేష్, ఎం. కిరణ్‌కుమార్ ఉన్నారు. 8 వారాలపాటు శిక్షణ పూర్తి చేసుకుని విశ్వవిద్యాలయానికి వచ్చిన సందర్భంగా వారిని అధికారులు అభినందించారు. ఈ సందర్భంగా విసి జియాలజీ శాఖను ప్రసంశించారు. కార్యక్రమంలో జియాలజీ విభాగాధిపతి ఆచార్య వి. సునీత, ఆచార్య కె. రఘుబాబు, ఆచార్య ఎన్.జయరాజు, సహ ఆచార్యులు డా.ఎస్. శ్రీ నివాసగౌడ్, అకడమిక్ కన్సల్టెంట్, పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

నిధులు మంజూరు చేయాలి

ప్రజాశక్తి - కడప : దోబీఘాట్ల మరమ్మతు పనులకు నిధులు మంజూరు చేయాలని జిల్లా రజక సంఘం అధ్యక్షులు చేలో రవి కోరారు. మంగళవారం కడపకు విచ్చేసిన జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి మంత్రి సవితను కలిసి వినతి పత్రం అందజేశారు. జిల్లాలో చాలా దోబీఘాట్లు నిరుపయోగంగా ఉన్నాయని తెలిపారు. ఇందుకు మోటార్లు చెడిపోయి, బోరులో నీటి వసతి, కరెంటు సరఫరా లేకపోవడం వంటి అనేక కారణాలు ఉన్నాయన్నారు. వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న రజకులు చాలా ఇబ్బందులు పడుతున్నారని మంత్రికి వివరించారు. తక్షణం మరమ్మత్తు పనులకు నిధులు మంజూరు చేయాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో రజకులు, రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.



రోడ్డుపై పారుతున్న మురుగు నీరు

రోడ్డుపై మురుగునీరు.. ప్రజలకు ఇక్కట్లు

ప్రజాశక్తి - వేంపల్లె

స్థానిక షాదీఖానాకు వెళ్లే రోడ్డుపై మురుగునీరు పారుతుండడంతో ప్రజలు ఇక్కట్లకు గురవుతున్నారు. మంచినీటి పైపులైన్ వేసేందుకు మూడు రోజుల క్రితం రోడ్డును పగలగొట్టారు. పైపులు వేసిన తర్వాత మట్టిని పూడ్చారు. మురుగు కాలువలో మట్టి కూరుకుపోవడంతో మురుగునీరు రోడ్డుపై పారుతోంది. పంచాయతీ అధికారులకు సమాచారం ఇచ్చినా పట్టించుకోవడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాహనదారులు, పాదాచారులు బురదలో ఇరుక్కుపోతున్నారు. ప్రమాదాలు జరుగుతున్నాయని ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

ప్రయివేటు పాఠశాలల సమస్యల్ని పరిష్కరించాలి

- మంత్రి లోకేస్‌కు పాఠశాలల యాజమాన్య సంఘం వినతి

ప్రజాశక్తి - వేంపల్లె

ప్రయివేటు పాఠశాలల సమస్యలను పరిష్కరించాలని గుర్తింపు పొందిన ప్రయివేటు పాఠశాలల యాజమాన్య సంఘం జిల్లా అధ్యక్షులు బి.ఎస్.రమణారెడ్డి కోరారు. ఆ మేరకు మంగళవారం ఉండవల్లిలోని తన కార్యాలయంలో ఉన్న రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు వినతిపత్రమిచ్చారు. పాఠశాలల గుర్తింపును రెన్యువల్ చేసే సమయంలో ప్రస్తుతం ఇస్తున్న 8 ఏళ్ల గడువును 10 పదేళ్లకు పెంచాలని కోరారు. అగ్నిమాపక శాఖ జారీ చేసే నిరభ్యంతర సర్టిఫికెట్ గడువును అయిదేళ్లకు పెంచాలన్నారు. గతంలో తెలుగు మాధ్యమం అనుమతి తీసుకున్న పాఠశాలలకు ఆంగ్ల మాధ్యమ పాఠశాలలుగా మార్చుకునే అవకాశం కల్పించాలన్నారు. ప్రయివేటు పాఠశాలల్లో ఉపాధ్యాయుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక పథకాన్ని ప్రకటించాలని కోరారు. పాఠశాలల లీజు, డిడ్ రిజిస్ట్రేషన్ కాకుండా అగ్రిమెంట్ అంగీకరించాలని మంత్రిని కోరారు. ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందించారని రమణారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఎమెల్సీ రాంగోపాల్‌రెడ్డి, చిరంజీవి, శ్రీకాంత్, ఆశోక్ బాబు, గౌరవ అధ్యక్షుడు సోమశేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బాల సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

పులివెందుల రూరల్ : రాష్ట్ర ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను అమరావతిలోని ఆయన నివాసంలో రాష్ట్రంలో గుర్తింపు పొందిన ప్రయివేట్ విద్యాసంస్థల వివిధ సంఘాల ప్రతినిధులతో జరిగిన సమావేశంలో శ్రీవిద్యాధరి విద్యాసంస్థల అధినేత దాసరి భానుప్రకాశ్ పాల్గొన్నారు. రాష్ట్రంలో ప్రస్తుత విద్యా వ్యవస్థ తీరు, అమలవుతున్న సంస్కరణలు, ప్రయివేట్ విద్యాసంస్థలకు సంబంధించిన చిన్నచిన్న సమస్యలకు సంబంధించి తమ అభిప్రాయాలు, విన్నపాలు ఆయనకు వివరించారు. మంత్రి నారా లోకేష్‌తో కలవడానికి అవకాశం కల్పించిన ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డికి భానుప్రకాష్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

ప్రజాస్వామ్యం ఖూనీ : తులసిరెడ్డి

ప్రజాశక్తి - వేంపల్లె

రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడంలో వైసిపి, టిడిపి కూటమి దొందూదొందేనని పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇందుకు మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలే నిదర్శనమన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు మున్సిపాలిటీలకు, కార్పొరేషన్లకు నిధులు, విధులు, అధికారాలు బదిలీ చేయకుండా నిర్వీర్యం చేశాయని విమర్శించారు. కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు ఉత్సవ విగ్రహాలు, గారకాయలు తయారైనట్లు పేర్కొన్నారు. పదవులను కైవసం చేసుకునేందుకు 2021లో వైసిపి అప్రజాస్వామికంగా, అనైతికంగా, అధికార దుర్వినియోగానికి పాల్పడిందన్నారు. ఆనాడు కాంగ్రెస్, వామపక్ష పార్టీలతోపాటు టిడిపి కూటమి పార్టీలు, ప్రజా సంఘాలు, ప్రజాస్వామ్య వాదులు వైసిపి చర్యలను ఖండించారని తెలిపారు. నీవు నేర్పిన విద్యయే నీరజాక్ష అన్నట్లు ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికార దుర్వియోగం చేసి మున్సిపాలిటీలను, కార్పొరేషన్లను కైవసం చేసుకోవాలని ప్రయత్నించడం శోచనీయమన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి కూటమికి కూడా అదేగతి పడుతుందని చెప్పారు. అప్రజాస్వామిక పార్టీలైన వైసిపి, టిడిపి కూటమి పార్టీలను రాష్ట్ర పొలిమేరల నుండి తరిమి కొడితే తప్ప, రాష్ట్రంలో ప్రజాస్వామ్యం మనుగడ సాగించలేదని పేర్కొన్నారు.

కష్టపడిన వారికి పార్టీలో గుర్తింపు

ప్రజాశక్తి - వేంపల్లె

వైసిపి అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందామని ఆ పార్టీ మండల కన్వీనర్ చంద్రఓబుల్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం గండి రోడ్డులోని వైసిపి కార్యాలయంలో మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపిలో ఉన్న 47 మంది క్రియాశీలక సభ్యులతో మండల నూతన కమిటీ ఏర్పాటు చేశామన్నారు. పదవులు అలంకరించిన వారందరూ పార్టీ కోసం సమష్టిగా కృషి చేయాలన్నారు. పదవులు అనేవి చిన్నవి పెద్దవి అని తేడా లేకుండా కష్టపడిన వారికి తగిన గుర్తింపు ఉంటుందన్నారు. కార్యక్రమంలో వైసిపి మండల ఉపాధ్యక్షులు మునీర్ బాషా, రవిశంకర్ గౌడ్, జనరల్ సెక్రటరీ కృష్ణయ్య, పద్మా రాజ్‌కుమార్, పలువురు మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

క్యూఆర్ కోడ్‌తో విద్యుత్ బిల్లులు చెల్లించొచ్చు

ప్రజాశక్తి - ఖాజీపేట

విద్యుత్ వినియోగదారులు తమ బిల్లులను సులభతరంగా చెల్లించవచ్చని, విద్యుత్ బిల్లు కింది భాగంలో ఉన్న క్యూ ఆర్ కోడ్ ద్వారా సాధ్య పడుతుందని ఆ శాఖ ఇంజనీర్ నాగరాజు తెలిపారు. ఈ సదుపాయం ఇప్పటి బిల్లు నుంచి అందుబాటులో ఉంటుందన్నారు. ఫోన్ పే, గూగుల్ పే, పెటిఎం ద్వారా క్యూ ఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తే బిల్లు వివరాలు చూపిస్తాయన్నారు. విద్యుత్ బిల్లుల చెల్లింపు సులభతరం చేసేందుకు ఈ సదుపాయం కల్పించినట్లు ఆయన పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారుడు సేవా కేంద్రానికి రాకుండానే తమ ఫోన్ ద్వారా ఈ సదుపాయంతో బిల్లులు చెల్లించవచ్చన్నారు. ఈ అవకాశాన్ని విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని నాగరాజు కోరారు.

విద్యార్థి ఆత్మహత్యపై సరైన విచారణ జరపాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రాహుల్

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు(పుట్టపర్తి సర్కిల్)

మండలంలోని నంగునూరు పల్లెకు చెందిన వైష్ణవి అనే విద్యార్థిని ఆత్మహత్యపై సరైన విచారణ జరపాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రాహుల్ డిమాండ్ చేశారు. చాపాడు మండలంలోని సిబిఐటీ కళాశాలలో బీటెక్ మొదటి సంవత్సరం వైష్ణవి ఇంట్లో ఆత్మహత్య చేసుకుందన్నారు. అందుకుగల కారణాలను అధికారులు, పోలీసులు సరైన విచారణ చేసి, కారకులైన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. రాష్ట్రంలో కార్పొరేట్, ప్రయివేట్ విద్యా సంస్థల్లో చదువుతున్న విద్యార్థులు ఈ మధ్యకాలంలో ఆత్మహత్యకు పాల్పడు తున్నారన్నారు. జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సిబిఐటి విద్యార్థినికి న్యాయం చేయాలని, లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేస్తామని రాహుల్ హెచ్చరించారు.

భూములు పరిశీలించిన అధికారులు

ప్రజాశక్తి - సింహాద్రిపురం

మండలంలోని హిమకుంట్ల చెరువు కట్ట కింద వ్యవసాయానికి యోగ్యంకాని భూములను గండికోట లిఫ్ట్ ఇరిగేషన్ ఎఇ అశోక్‌రెడ్డి, విఆర్ఒ నిరంజన్ పరిశీలించారు. మంగళవారం బి.చెర్లోపల్లె రెవెన్యూ పరిధిలోని చెరువుకట్ట సమీపంలోని జవుకు ఎక్కి నష్టపోతున్న రైతుల భూములను గుర్తించారు. త్వరలోనే పంటలకు యోగ్యంకాని భూముల నష్టపరిహారానికి సంబంధించి నివేదికను ప్రభుత్వానికి అందజేస్తామన్నారు. కార్యక్రమంలో సర్వేయర్ గోవర్ధన్ పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికీ కేన్సర్ పరీక్షలు : డిఎంహెచ్ఒ



ర్యాలీని ప్రారంభిస్తున్న వైద్యాధికారి డాక్టర్ నాగరాజు

ప్రజాశక్తి - కడప అర్బన్

ప్రతి ఒక్కరికి కేన్సర్ పరీక్షలు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ నాగరాజు అన్నారు. మంగళవారం ప్రపంచ క్యాన్సర్ దినం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇంటి వద్దనే అందరికీ ఆరోగ్యం అందించాలని దృక్పథంతో ఎన్‌సిడి 3.0 సర్వే ద్వారా ప్రాథమిక ఆరోగ్య, పట్టణ ఆరోగ్య కేంద్రంల వైద్యాధికారులకు, ఎంఎల్‌హెచ్‌పి. ఎఎన్‌ఎంలకు కేన్సర్ స్క్రీనింగ్ పై శిక్షణ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా 18 సంవత్సరాల పైబడిన స్త్రీ, పురుషులకు ఇంటింటా సర్వే కార్యక్రమం నిర్వహించి, 18 ఏళ్లు పైబడిన ప్రతి స్త్రీకి రొమ్ము కేన్సర్, 30 ఏళు పైబడిన స్త్రీలందరికీ గర్భాశయం ముఖద్వారా కేన్సర్ పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ఒపివిభాగము ప్రతి మంగళ, గురువారం స్పెషలిస్ట్ డాక్టర్లచే నిర్వహిస్తారన్నారు. 'కేన్సర్‌పై విజయం–స్క్రీనింగ్‌తో సాధ్యం, ఇంటి వద్దనే –క్యాన్సర్ పరీక్షలు ఉచితం, కేనర్సర్‌ను ముందే గుర్తించండి–ఆరోగ్యాన్ని కాపాడుకోండి' అనే నినాదాలతో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయం నుంచి ర్యాలీ నిర్వహించారు. నిర్వహించారు. కార్యక్రంలో డాక్టర్ ఉమామహేశ్వర్ కుమార్, డిపిఎంఒ డాక్టర్ శశిభూషణ్‌రెడ్డి, ఆర్‌బిఎస్ కె. డాక్టర్ రమేష్, డిఎల్‌ఎసిటిఒ డాక్టర్ రవి బాబు, డిఎస్ఓ డాక్టర్ వెంకట చంద్రారెడ్డి, డిఇఎంఒ భారతి, ప్రోగ్రాం ఆఫీసర్స్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంల వైద్యాధికారులు, సూపర్‌వైజర్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి - చాపాడు (మైదుకూరు) : మైదుకూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్, ఆర్ఆర్‌సి ఆధ్వర్యంలో మంగళవారం ప్రపంచ కేన్సర్ అవగాహన దినోత్సవాన్ని ప్రిన్సిపల్ డాక్టర్ పి.నారాయణరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మైదుకూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ గైనకాలజిస్ట్ డాక్టర్ శ్రీలలిత మాట్లాడుతూ కేన్సర్‌ను ముందస్తుగా గుర్తిస్తే దాని నుంచి పూర్తిగా బయటపడవచ్చునని వివరించారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించకపోవడం, సురక్షితం కానీ బహు లైంగిక సంబంధాలు కలిగి ఉండడం, చిన్న వయ సులో గర్భం దాల్చడం, ఎక్కువసార్లు గర్భం దాల్చడం, తల్లిపాలు తక్కువగా ఇవ్వడం, తల్లి పాలు ఇవ్వకపోవడం కేన్సర్‌కు కారణం కావచ్చునన్నారు. ఒక్కసారిగా బరువు తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తే డాక్టర్‌ను సంప్రదించి తగిన పరీక్షల ద్వారా కేన్సర్‌ను నిర్ధారించవచ్చునని తెలిపారు. ఐసిటిసి కౌన్సిలర్ ఎంవి ప్రసాద్, అడోలిసెంట్ కౌన్సిలర్ సుబ్రహ్మణ్యం, అనురాధ, లక్ష్మి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పివి కృష్ణారెడ్డి, ఆర్ఆర్‌సి కో–ఆర్డినేటర్ అయ్యవారిరెడ్డి, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆనంద్‌రెడ్డి, బాషా, కళాశాల జంతుశాస్త్ర అధ్యాపకులు నరసింహరావు, వైస్ ప్రిన్సిపల్ సుభాన్ సాహెబ్, రాధారామ్, నవనీశ్వర్‌రెడ్డి, రామేశ్వర్‌రెడ్డి, సుబ్బరాయుడు, చెన్నరాయుడు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

వేంపల్లె : కేన్సర్ వ్యాధిపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించినట్లు తాళ్లపల్లి పిహెచ్‌సి వైద్యురాలు డాక్టర్ స్వాతిసాయి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఏటా ఫిబ్రవరి 4న ప్రపంచ వ్యాప్తంగా కేన్సర్ దినోత్సవాన్ని నిర్వహిస్తారని తెలిపారు. హెల్త్ ఎడ్యుకేటర్ షఫిఉన్నిషా, సూపర్‌వైజర్, సిహెచ్‌ఒలు, ఎఎన్ఎం, ఆశాలు పాల్గొన్నారు.

గోపవరం : ప్రపంచ కేన్సర్ దినోత్సవం సందర్భంగా బద్వేలు మండల పరిధిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ వై.శ్రీనివాసులు ఆధ్వర్యంలో మంగళవారం సురేంద్రనగర్ కోటవీధి, తొట్టిగారిపల్లి ర్యాలీ నిర్వహించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో హెల్త్ ఎడ్యుకేటర్ బి.వెంగయ్య మాట్లాడుతూ కేన్సర్ వ్యాధి దేశంలో ఎక్కువగా వ్యాప్తి చెందడం వల్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో వివిధ రకాల కేన్సర్‌కు సంబంధించి సర్వే నిర్వహించారన్నారు. ప్రతి ఎఎన్ఎం, ఆశా కార్యకర్తలు ప్రజల్లో కేన్సర్ లక్షణాలు, ఏవిధంగా వ్యాప్తి చెందుతుందని అవగాహన కల్పించాలన్నారు. కొన్ని రకాల కేన్సర్లు ఆహార అలవాటు, ఆహార నియమాలు సరిగా పాటించకపోవడం, జీవన శైలి సరిగా లేకపోవడం వల్ల, ముఖ్యంగా నోటికి, కాలేయం, ఊపిరితిత్తుల వస్తాయన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత సరిగా పాటించకపోవడం వల్ల సర్వేకల్, బెస్ట్ క్యాన్సర్ వస్తుందని చెప్పారు. కేన్సర్‌కు సంబంధించిన లక్షణాలు ఎవరికైనా ఉంటే వెంటనే డాక్టర్ దగ్గర చూపించి సరైన పరీక్షలు చేయించుకోవాలని చెప్పారు. కార్యక్రమంలోఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కాశినాయన : నర్సాపురం మండల ఆరోగ్య వైద్యాధికారి పుష్ప ఆధ్వర్యంలో సిబ్బంది కేన్సర్ వ్యాధిపై నరసాపురంలోని పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కేన్సర్‌కు వ్యాధికి ప్రధాన కారణమైన, బీడీ, సిగరెట్ తాగవద్దు అని , పొగాకు ఉత్పత్తి చేయవద్దని, పిల్లకు తల్లి పాలు ఇవ్వడం వల్ల బ్రెస్ట్ కేన్సర్ రాదని చెప్పారు. ఆరోగ్య కేంద్రం సూపర్‌వైజర్లు, ఎఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

కలుషిత వాతావరణంతోనే కేన్సర్

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు



డాక్టర్ కిషోర్‌రెడ్డి

దశాబ్దం క్రితం పొగాకు, పొగాకు ఉత్పత్తుల వాడకం వల్ల కేన్సర్ వ్యాధి వచ్చేది. ఈ మధ్య కాలంలో పరిశీలిస్తే కలుషిత వాతావరణం, ప్లాస్టిక్ వాడకం, ఆధునిక ఆహార పదార్థాల వల్ల కేన్సర్ మహమ్మారి ప్రజల్ని పట్టి పీడిస్తోందని ప్రముఖ వైద్యులు డాక్టర్ జె.కిషోర్‌రెడ్డి అన్నారు. ప్రపంచ కేన్సర్ దినోత్సవం సందర్భంగా మంగళవారం ఆయన 'ప్రజాశక్తి'తో మాట్లాడారు. విషతుల్యమైన ఆహారం తీసుకోవడం వల్ల చిన్న పిల్లలకు బాల్యంలోనే ఈ వ్యాధి బీజం పడుతోందన్నారు. అది క్రమేణా శరీరంలో పెరుగుతూ 20 నుండి 25ఏళ్లు వచ్చే సరికి ముదిరి పోతుందన్నారు. పెట్రోలు, డీజల్, విపరీతంగా వాడకం, ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించలేకపోవడం, పొగాకు ఉత్పత్తులు వాడకం వల్ల కేన్సర్ ప్రబలుతోందన్నారు. ఈ వ్యాధి శరీరంలో ఏ భాగానికైనా సోకవచ్చన్నారు. దాదాపు 100కుపైగా కేన్సర్ రకాలు ఉన్నాయన్నారు. నియంత్రణ లేకుండా విభజన జరిగి కణ సమూహాలుగా ఏర్పడే స్థితినే కేన్సర్ అంటారన్నారు. ఈ కణ సమూహాలనే కణితి (ట్యూమర్) అంటారు. శారీరక శ్రమ బొత్తిగా లేకపోవడం, చెడు అలవాట్లు, వాతావరణ కాలుష్యం తదితర కారణాలతో ఈ వ్యాధి సోకుతుందన్నారు. వారసత్వంగా కూడా వచ్చే ప్రమాదం ఉందన్నారు. బడి, గుడి చుట్టూ మద్యం దుకాణాలు ఉండకూడదనే నిబంధన ప్రభుత్వం ఎలా అములు చేస్తోందో.. అదేలాగా బడి చుట్టూ కుర్‌కురేలు, పిజ్జాలు తదితర పాశ్చాత్య ఆహార పదార్థాల అమ్మకాన్ని ప్రభుత్వం నిషేధించాలన్నారు. క్రిమి సంహారక మందులు చల్లడం వల్ల లభించే కూరగాయలు, పండ్లను తీసుకోకూడదన్నారు. వీటి వల్ల క్రమేణా బలహీన పడడం, ఆకలి తగ్గిపోవడం, బరువు తగ్గడం, నిద్ర పట్టకపోవడం, తగ్గకుండా వచ్చే జ్వరం, దగ్గు, మూత్రంలో రక్తం, మూత్ర విసర్జనలో ఇబ్బంది కేన్సర్ లక్షణాలుగా ఆయన తెలిపారు. రక్తం, గళ్ల పరీక్షల ద్వారా ఈ వ్యాధిని గుర్తించే అవకాశం ఉందన్నారు. ఆహారపు అలవాట్లు, జీవన శైలిని మార్చుకోవడం ద్వారా కేన్సర్ బారిన పడకుండా జాగ్రత్త పడవచ్చన్నారు. ఈ వ్యాధిని త్వరగా గుర్తించి వేగంగా చికిత్స పొందడంతో నయం చేసుకోవచ్చని డాక్టర్ కిషోర్‌రెడ్డి వివరించారు.

మత్తు పదార్థాలతో భవిష్యత్తు అంధకారం

- యువతపై తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి పెట్టాలి : డిఎస్‌పి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

మత్తు పదార్థాలతో భవిష్యత్తు అంధకారమవుతుందని డిఎస్‌పి భావన తెలిపారు. మండలంలోని లింగాపురం గ్రామపరిధిలో ఉన్న సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో ఎస్‌పి ఇజి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు యాంటీ డ్రగ్స్ అవేర్ నెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్‌పి మాట్లాడుతూ యువతపై తల్లిదండ్రులు ప్రత్యేకదృష్టి పెట్టాలని సూచించారు. యువత మత్తుకు అలవాటు పడి భవిష్యత్తును విచ్ఛిన్నం చేసుకోవద్దని సూచించారు. ప్రతి ఒక్కరూ తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలన్నారు. మత్తుకు అలవాటుపడి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారన్నారు. తల్లిదండ్రులు కలలను కల్లలుగా చేస్తున్నారన్నారు. మత్తు పదార్థాలతో విచక్షణా శక్తిని కోల్పోతున్నారని వివరించారు. మత్తు పదార్థాలకు అలవాటుపడి, పలువురు డబ్బు కోసం నేరాలు, హత్యలకు పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దేశాభివృద్ధికి యువత కీలకమన్నారు. కళాశాల సమీప ప్రాంతాలు, చుట్టు పక్కల ఎవరైనా గంజాయి విక్రయిస్తున్నారన్న సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలన్నారు. వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. అనంతరం విద్యార్థులతో తమవంతు సామాజిక బాధ్యతగా మత్తు పదార్థాల నిర్మూలనకు సమష్టిగా కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ప్రొద్దుటూరు రూరల్ సిఐ బాలమద్దిలేటి, ఫ్యాక్షన్ జోన్ ఇన్‌స్పెక్టర్ రమణారెడ్డి, చైర్మన్ బసిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, కరస్పాం డెంట్ వీర కల్యాణ్ రెడ్డి, అధ్యాపకులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డిఎస్‌పి భావన, ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

ఆ.. కౌన్సిల్ సమావేశానికి చట్టబద్ధత లేదు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

గత నెల 31న జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశానికి చట్టబద్దత లేదని మున్సిపల్ ఛైర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి, బంగారు రెడ్డి తెలిపారు. మంగళవారం సాయంత్రం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తాము తొలుత ప్రకటించిన విధంగా గత నెల 31న బడ్జెట్ సమావేశం నిర్వహించామని, సాధారణ సమావేశాన్ని ఆర్థిక పరమైన అంశాలను కౌన్సిల్ సభ్యులు అడిగినందు వల్ల 10రోజులు వాయిదా వేశామన్నారు. బొల్లవరం ప్లాట్‌ల విషయమై కౌన్సిల్ సభ్యులు ప్రత్యక్షంగా పరిశీలించవలసి ఉన్నందున వాయిదా వేశామన్నారు. ఆరు సార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన వరదరాజులరెడ్డి మున్సిపల్ చట్టాలు తెలిసి ఉన్నప్పటికీ దౌర్జన్యంగా సాధారణ సమావేశాన్ని నిర్వహించి, అజెండాలోని అంశాలను ఆమోదించారని అన్నారు. ఈ అజెండాలోని అంశాలను రద్దు కోరుతున్నామని వారు పేర్కొన్నారు. సమావేశానికి చట్టబద్దత లేదని ఈ విషయమై కలెక్టర్‌తోపాటు మున్సిపల్ ఉన్నతాధికారులకు, రాష్ట్ర ఉన్నతాధికారులకు తెలిపామన్నారు. తమకు న్యాయం జరగాలని, లేనిపక్షంలో కోర్టును ఆశ్రయిస్తామన్నారు. ఈ సందర్భంగా 1964 విశాఖ మున్సిపాలిటీలో జరిగిన ఉదంతాన్ని రికార్డులతో సహా వివరించారు. కార్యక్రమంలో వైస్–చైర్మెన్ ఆయిల్‌మెల్ ఖాజా, కౌన్సిలర్లు ఓబులరెడ్డి పాల్గొన్నారు.

తేక్వాండోలో శ్రీషిర్డీ సాయి హైస్కూల్ ఫస్ట్

ప్రజాశక్తి - దువ్వూరు



పతకాలతో విద్యార్థులు

గత నెల 31నుంచి ఈనెల 2వ తేదీవరకు నిర్వహించిన రాష్ట్ర స్థాయి తేక్వాండో కరాటే పోటీల్లో స్థానిక శ్రీషిరిడి సాయి హైస్కూల్ మొదటి స్థానంలో నిలిచిందని, ఎనిమిది పతకాలు సాధించారని పాఠశాల కర స్పాండెంట్ లోకేష్ ఒక ప్రకటనలో తెలిపారు. తమ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ఇంతటి ఘన విజయాన్ని సాధించినందుకు అభినందనలు తెలిపారు. భవిష్యత్‌లో కూడా పలు క్రీడా పోటీల్లో పాల్గొని విజయం సాధిస్తామని ఆయన తెలిపారు. తేక్వాండో మాస్టర్ సురేష్ మాట్లాడుతూ క్రీడల పట్ల విద్యార్థులను తల్లిదండ్రులు ప్రోత్సహిస్తే ఎంతటి ఘన విజయమైన సాధించేందుకు ముందు ఉంటామన్నారు. ప్రధానోపాధ్యాయుడు మస్తాన్ మాట్లాడుతూ హర్షం వ్యక్తం చేశారు.



ఆస్పత్రి ఆవరణలో గ్రిల్స్‌ను ధ్వంసం చేసిన మందుబాబులు

మందుబాబుల ఆగడాలు

- ఇబ్బంది పడుతున్న రోగులు, వైద్య సిబ్బంది

ప్రజాశక్తి పులివెందుల టౌన్

మందుబాబులు ఆగడాలు మితిమీరుతుండడంతో రోగులు, వైద్య సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. మండల పరిధిలోని నల్లపురెడ్డిపల్లి గ్రామంలో ఉండే ప్రాథమిక వైద్యశాల పరిసర ప్రాంతాల్లో మద్యం తాగి సీసాలు వేస్తూ , ఆస్పత్రి ఫర్నిచర్ ధ్వంసం చేస్తున్నారు. ఆసుపత్రికి వెళ్లాలంటే చాలా ఇబ్బందిగా ఉందని వైద్య సిబ్బంది, రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక నల్లపురెడ్డి పల్లెలో మద్యం షాపు రావడంతో మద్యం తాగే వారి సంఖ్య పెరిగిందన్నారు. ఎక్కడపడితే అక్కడ మద్యం సేవించి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. దీనిపై పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా ఫలితం లేదని వైద్య సిబ్బంది వాపోతున్నారు. ప్రాథమిక వైద్యశాలలో మౌలిక వసతులు అన్నీ ఉన్నా మహిళలం విధులు నిర్వర్తించలేకపోతున్నామని సిబ్బంది ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు ఇక్కడ ఒక వాచ్‌మెన్‌ను కేటాయించి తమకు రక్షణ కల్పించాలని మహిళా సిబ్బంది కోరుతున్నారు. తక్షణమే ఉన్నతాధికారులు, పోలీస్ అధికారులు స్పందించి రక్షణ కల్పించాలని, తద్వారా తాము ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వీలు ఉంటుందని వారు వేడుకుంటున్నారు.



పంటల పరిశీలనలో వ్యవసాయశాఖ సిబ్బంది

వేరుశనగలో తెగుళ్ల నివారణకు చర్యలు

ప్రజాశక్తి - వేముల : ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో సాగు చేస్తున్న వేరుశనగ పంట పరిశీలనలో భాగంగా మంగళవారం ఎఒ వి.చెన్నారెడ్డి పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా నారుబోయన రామాంజనేయులు సాగు చేసిన వేరుశనగ పంటను పరిశీలించారు. పచ్చదోమ, తెల్లదోమ, తామర పురుగు నివారణకు నీమాస్త్రం పిచికారీ చేయించారు. పసుపు జిగురు అట్టలు, లద్దె పురుగు నివారణకు లింగాకర్షక బుట్టలు పెట్టించారు. అన్నారెడ్డిగారి పుల్లారెడ్డి అనే రైతు జొన్న పంటకు పరిశీలించి.. ఎంఎఒ ఆధ్వర్యంలో జీవామృతం పిచికారీ చేయించారు. యూనిట్ ఇన్‌ఛార్జ్‌లు రామ్మోహన్ నాయుడు, అంజన్‌రెడ్డి, వెంకటేష్, బిసిఒలు శివార్జునరెడ్డి, అశోక్, ఐసి ఆర్‌పిలు శివ మనోహర్‌రెడ్డి, నరసింహులు, రోజా, అరుణ, రైతులు పాల్గొన్నారు.

ఇ-పంట నమోదు చేసుకోవాలి

ప్రజాశక్తి-చాపాడు : రబీ సీజన్‌లో రైతులు సాగుచేసిన పంటలను తప్పకుండా ఇ–పంట నమోదు ఆన్‌లైన్‌లో చేసుకోవాలని ఎఒ మ్యాగీ తెలిపారు. మండల కేంద్రమైన చాపాడు, వెదురూరు గ్రామాల్లో మంగళవారం పొలంపిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రబీ సీజన్‌లో మినుము, జొన్న, దోస వంటి పంటలను సాగు చేపడుతున్నారన్నారు. సాగుచేసిన పంటలను ఇ పంట నందు నమోదు చేసుకొని ఇకెవైసి చేయాలన్నారు. ఇకెవైసికి ఈ నెల 25 వరకు గడువు ఉందన్నారు. రైతులకు అవసరమైన యూరియా రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులో ఉందని తెలిపారు. రబీ పంటలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో విఎఎ గోపిరామ్, జెరూసా, రైతులు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

యువకుడిపై కత్తితో దాడి

ప్రజాశక్తి - గోపవరం : బద్వేల్ ఆర్‌టిసి బస్టాండ్ సమీపంలో ఓ వ్యక్తిని కత్తితో పొడిచిన సంఘటన సోమవారం రాత్రి చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. ఖాజా రసూల్ అనే యువకుడు వాటర్ ప్లాంట్‌లో పని చేస్తున్నాడు. వాళ్ల బామ్మ కనిపిం చక పోవడంతో ఆమెను వెతుక్కుంటూ రాత్రి అయ్యే సరికి ఇంటికి వెళ్లే క్రమంలో ఆటో ఎక్కాడు. ఆటో డ్రైవర్ రూ.50 డిమాండ్ చేయడంతో అంత డబ్బులు తన దగ్గర ఇప్పుడు లేవు అన్నా రేపు ఇస్తాను అని చెప్ప డంతో.. అప్పటికే తాగి ఉన్న డ్రైవర్ బూతులు తిట్టి ఆటోలో ఉన్న చాకుతో పొడి చాడని బాధితుడు రసూల్ పేర్కొ న్నాడు. స్థానికులు గమనించి ప్రభుత్వ ఆసు పత్రికి తీసుకెళ్లారు. బద్వేల్ సిఐ రాజగోపాల్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఘర్షణ : ఇరువురిపై కేసు నమోదు

ప్రజాశక్తి - ఖాజీపేట : మండల పరిధిలోని ఆంజనేయ కొట్టాలులో ఆస్తి విషయమై చోటు చేసుకున్న ఘర్షణలో ఇరువురిపై కేసు నమోదు చేసినట్లు స్థానిక సిఐ మోహన్ తెలిపారు. ఆ మేరకు మంగళవారం ఆయన మాట్లాడుతూ ఈనెల ఒకటో తేదీన ఖాజీపేటలోని అంబేద్కర్ కూడలి వద్ద ఆంజనేయ కొట్టాల గ్రామానికి చెందిన బిజ్జిం ప్రభాకర్‌రెడ్డి అతని కుమారుడు వెంకటసుబ్బారెడ్డికి ఆస్తి తగాదాలు ఉండేవి. ఈ విషయమై బిజ్జం వెంకటేశ్వర్ రెడ్డి అడ్డొస్తున్నారని ఉద్దేశంతో బిజ్జం ప్రభాకర్‌రెడ్డి, చిలకల శివశంకర్‌రెడ్డి, చిలకల నాగేశ్వర్‌రెడ్డి పరస్పరం గొడవ పడ్డారు. ఈ గొడవలో బిజ్జం వెంకటేశ్వరరెడ్డి తల, కుడి చేతికి రక్త గాయాలయ్యాయని తెలిపారు. వెంకటేశ్వర్ రెడ్డి చిలకల శివశంకర్ రెడ్డిని ఇటుక రాయితో కొట్టడం వల్ల కంటికి రక్తస్రావమైందని ఇరువురు ఫిర్యాదు చేశారన్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఐటిఐ ఉద్యోగి మృతి

ప్రజాశక్తి - వేంపల్లె : ఫైర్ స్టేషన్ సమీపంలో మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో వేముల ఐటిఐలో పనిచేస్తున్న రమేష్ యాదవ్ (35)అనే ఉద్యోగి మృతి చెందాడు. మృతుడు పెండ్లిమర్రి మండలంలోని తిప్పరాజుపల్లె నుంచి ప్రతి రోజూ బైకులో విధులను ముగించుకొని తిరిగి వెళుతుండగా బక్కన్నగారిపల్లెకు వెళ్లుతున్న ట్రాక్టర్ ఢీకొని అక్కడక్కడే మృతి చెందాడు. రమేష్ మృతి చెందడంతో బంధువులు, భార్య శోభారాణి కన్నీరు మున్నీరుగా విలపించారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

IN THE COURT OF THE HON'BLE III ADDITIONAL JUNIOR CIVIL JUDGE: KADAPA

O.S.No. 961/2019

T. Venkata Sailaja, Wife of T. Sidda Reddy, aged about 49 years, Hindu, House Wife, Resident of Diguva Thuvvapalle Village, Vempalli Mandal, Kadapa District.

...Petitioner/Plaintiff

Versus

4). Sivadanam Rangamma, Wife of Subbarayudu, aged about 50 years, Resident of Vempalli Village and Mandal, Kadapa District.

...Respondents/Defendants

NOTICE TO DEFENDANT No.4

Whereas the above plaintiff filed the above suit against the defendants for recovery of compensation amount the plaintiff's property. If the defendant No.4 got any objections they have to appear before the Hon'ble court at 10:30 AM on 24-02-2025 failing which the matter will be decided ex-parte.

K. KRISHNA MURTHY
B.A., B.L.,
Advocate for the Plaintiff

IN THE COURT OF THE HONOURABLE 1st ADDITIONAL DISTRICT JUDGE (MOTOR VEHICLE ACCIDENTS CLAIMS TRIBUNAL), KADAPA

M.V.O.P.No. 239/2023

Puni Parthi Sathyavathi and 2 others.

...Petitioners/Claimants

Vs

Neelam Venkatadri son of Santaiah, age 40 years, residing at D. Agraharam, Village of Rekalakunta Village, B.Mattam Mandal, YSR District-516503, Owner of Tractor bearing No.AP-39-UC-2341

...Respondent No-2

NOTICE

The above named petitioner filed petition U/S 166 of MV Act Claiming compensation of Rs 30,00,000/- against you and another. If you have got any objection, you may appear before this Court at 10-30 A.M. on 28.02.2025 either in person or through an advocate and file your objections, if any. If you fail to do so the matter will be decided in your absence.

//By Order of the Court//

G.MADAN MOHAN REDDY,
Advocate for the claimant,
Kadapa City.

IN THE COURT OF THE HON'BLE III Addl. JUNIOR CIVIL JUDGE, KADAPA

E.P.No. 135 /2020

O.S.No. 799/2019

Bandi Thirumalakondugari Ramaiah, S/o.B. Venkataiah, Hindu, aged 54 years, Agriculture, residing at Bondivaripalli Village, Settyvaripalli Post, Mydukur Mndal, Y.S.R. District.

...D.Hr./Plaintiff

AND

Guduru Srinivasa Rao, S/o G. Sri Ramula Setty, Hindu, Aged 58 years, Business, Shop No.34, D.No.16/351, Market Yard, Devuni Kadapa Road, Kadapa, now Residing at D.No.20/909-1, Co-operative Colony, Kadapa, Kadapa City and District.

...Respondents/Defendants

NOTICE TO J.Dr.

Please take notice that the Hon'ble Court has ordered for Notice to the JDr. to appear on 07-02-2025 at 10:30 A.M. in the above Court either personally or through Advocate failing which the matter will be decided exparte.

//By Order of the Hon'ble Court//

Y. SRINIVASULU,
Advocate for D.Hr.
KADAPA.

రాజశ్రీ 3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి : కడప వారి కోర్టులో

E.P.No. 380/2022

O.S.No. 395/2019

దాదిరెడ్డి అనుసూయమ్మ. ...డి.హెచ్ఆర్/వాది

Vs

సవరం శ్రీనివాసులు ...జె.డిఆర్/ప్రతివాది

పై E.P.లో J.Dr.కు పత్రికా ముఖముగా U/O 21 Rule 22 CPCనోటీసు

To,

సవరం శ్రీనివాసులు, S/o వెంకటనారాయణ, డోర్‌నెం. 1835–1, గాంధీనగర్, ఎర్రముక్కపల్లె, కడప–4.

అను మీకు జడ్జిమెంట్ డెటార్‌గా, డిహెచ్ఆర్ తనకు రావలసిన డిక్రీ బాపతు+ వగైరాలు డిక్రీ డి.04.02.2020 రిత్యా నీ నుండి రాబట్టుకొనుటలో గల ఆలస్యమును మన్నించుటకు గాను U/O 21 Rule 22 CPC క్రింద నోటీసును మీకు పత్రికాముఖముగా కోర్టువారి సూచనల మేరకు ఇస్తున్నారు. కావున సదరు E.P.లో మీ యొక్క హాజరుకు గాను 28.02.2025వ తేదీకి వాయిదా వున్నది. కావున మీరు 28.02.2025వ తేదీన మీరు ఖుద్దున గాని, వకీలు ద్వారా గాని రాజశ్రీ పై కోర్టు నందు హాజరై, మీకు ఏవైనా ఆక్షేపణలు/ అభ్యంతరాలు ఉన్న యెడల, కోర్టు వారికి తెలుపుకోనంతట పై E.P.ని మీ పరోక్షముగా తీర్మానించెదరు.

తేది: 5/2/2025

//రాజశ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//

ఎమ్.సుధాకర్ బాబ్జీ
వకీలు, కడప.

IN THE COURT OF THE HON'BLE III ADDITIONAL JUNIOR CIVIL JUDGE: KADAPA

O.S.No. 659/2021

Reddannagari Samba Siva Reddy @ Yeturu Samba Siva Reddy S/o Gangi Reddy residing at D.No.41/97-10-3-1, Bharathibar Street, Sankara puram, Kadapa. ...Plaintiff

Versus

1. B.Kiran Prakash Rao, S/o B.Viswanatha Rao, aged about 50 years, foster in church,
2. Dr.B.Sanjay Kumar, S/o B.Viswanatha Rao, aged about 45 years, BDS Doctor,
3. B.Ashok @ Prasaanth, S/o B.Viswanatha Rao, aged about 40 years, Engineer,

All are residing at D.No:12/27, Thogata Veedi, Mariyapuram, Kadapa. and now Residing with their Son, Dr.B.I.Sanjay Kumar, B.Ds., D.No:66/81-13, upstairs, Mariyapuram, Kadapa. ph: 8374795814.

...Defendants 3, 4 and 5

NOTICE TO DEFENDANT No's 3,4 & 5

Whereas the above plaintiff filed the above suit against the defendants for recovery of promissory note amount executed in avour o the plaintiff. If the defendant No' 3,4 and 5 got any objections they have to appear before the Hon'ble court at 10:30 AM on 17-02-2025 failing which the matter will be decided ex-parte.

K. KRISHNA MURTHY
B.A., B.L.,
Advocate for the Plaintiff